## అంగన్‌వాడీ కేంద్రాన్ని శిశు సంక్షేమ జిల్లా అధికారి తనిఖీ

**జహీరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:**
పట్టణ శివారులోని రంజోల్ 2, 6 అంగన్ వాడి కేంద్రాలను గురువారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కెలలిత కుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లలిత కుమారి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రంలోని ప్రతి లబ్ధిదారునికి నాణ్యమైన ఆహారం అందించాలని, కేంద్రంలో నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ఈసిసి డే ట్రైనింగ్‌లో పాల్గొని గ్రామ స్థాయిలో అంగన్‌వాడి సేవలను అందించాలన్నారు. గ్రామ స్థాయిలో మహిళలు బాలికలకు సంబంధించి సమస్యలు గ్రామ స్థాయి సమావేశాల్లో పరిష్కరించుకోవాలన్నారు. పిల్లల దత్తత, షెల్టర్ హోమ్స్ గురించి, బాల్య వివాహాల నిర్మూలన,బాల కార్మికుల నిర్మూలన, అక్రమ రవాణ విషయాల్లో అందరు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. శిక్షణలో ప్రతి విషయాన్ని గుర్తించి అంగన్‌వాడి కేంద్రాల అభివృద్ధికి తమ వంతు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఐసిడిఎస్ సిడిపిఓ సునిత, మహిళా సాధికారిత కేంద్రం కో-ఆర్డినేటర్ పల్లవి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.




## శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి

సంగారెడ్డి టౌన్/కంది, జులై 11, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లాలోని కంది మండలంలోని బ్యాతోల్ శివారులోని పోలీసు శిక్షణ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పరిశీలించారు. కేంద్రంలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్‌లతో ఎస్‌పి మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 9 మాసాల పాటు నిర్వహించే శిక్షణ మానసికంగా, శారీరకంగా దృఢంగా చేస్తుందని ఎస్‌పి శిక్షణ కానిస్టేబుల్‌లకు సూచించారు. శిక్షకులు ఇన్స్‌పెక్టర్ చెప్పిన లా క్లాస్‌లను శ్రద్ధగా విని మైదానంలో ప్రాక్టీస్ చేయాలన్నారు. శిక్షణలో పొందిన అనుభవాలతో ఉద్యోగంలో చేరాక సమ్యస్యలను ఎలా ఎదుర్కోవాలో తెలియవస్తుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకుని తుది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మీ మీ జిల్లాల్లో ఉద్యోగాలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర పోలీసు శాఖు మంచి పేరు తేవాలని సూచించారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరితో ఎస్‌పి ప్రత్యేకంగా మాట్లాడి వారితో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్, అదనపు ఎస్‌పి ఎ సంజీవరావు, వైస్ ప్రిన్సిపాల్, డిఎస్‌పి రమేష్ చీఫ్ డ్రిల్ ఇన్స్‌పెక్టర్ ఆర్ఐ శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

### జిల్లాలో గంజాయి, ఇతరత్రా నార్కోటిక్ మత్తు పదార్థాల

## నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లాలో గంజాయి, ఇతరత్రా నార్కోటిక్ మత్తు పదార్థాలను పూర్తిగా అంతం చేసేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా స్థాయి నార్కో, కో-ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల బారిన పడకుండా వాటిని ఉపయోగించడం రవాణా. క్రయ విక్రయాలను పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డ్రగ్స్ నివారణకు వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతి ఒక్క విద్యార్థి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేయాలన్నారు. తరగతి వారిగా యాంటి డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో డ్రగ్స్ రవాణా, క్రయవిక్రయాలు జరిగిన ప్రాంతాలను హాట్ స్పాట్‌గా గుర్తించి తరచు తనిఖీ చేయాలన్నారు. రైతులు వ్యవసాయ క్షేత్రలలో గంజాయి మొక్కలు పెంచకుండా చూడాలన్నారు గంజాయి మొక్కలు పెంచితే కఠిన శిక్షకు గురువుతారని రైతులకు తెలపాలన్నారు. జిల్లాలో బీహార్, యూపి ఇరత రాష్ట్రాల నుంచి రోజు వారి లేబర్ పనులు చేసే వారు డ్రగ్స్ రవాణా వినియోగం జరగకుండా నిఘా పెట్టాలన్నారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలు, మోడల్ పాఠశాలల బయట కానీ ఎక్కడైనా మత్తు చాక్లెట్ ఇతరత్రా పదార్థాల రూపంలో డ్రగ్స్ రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబరు 14446, 8712671111, 100కు ఫోన్ చేయాలన్నారు. 24 గంటలు నంబర్లు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లాలోని డ్రగ్స్ సెంటర్లపై తరచూ రైడ్స్ నిర్వహించాలని డ్రగ్స్ అధికారులను అదేశించారు. డ్రగ్స్ నివారణకు సంబంధిత అధికారులు సదస్సులు నిర్వహించాలన్నారు. సమావేశంలో డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి, అర్డీఓలు సదానందం, బన్సీలాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ వినయ సుస్మి, వ్యవసాయ అధికారి మహేష్, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్,వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

### -ముఖ్యమంత్రికి మాజీ మంత్రి చంద్రశేఖర్ వినతి


సిఎం రేవంత్‌రెడ్డిని సన్మానించి వినతిపత్రం అందచేస్తున్న చంద్రశేఖర్

**జహీరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:** జహీరాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆగమ చంద్రశేఖర్ నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో కలిసి వినతి చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సిఎం క్యాంప్ కార్యాలయంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో కలిసి సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధికి ఆమడదూరంలో ఉండిపోయిందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, ఝరాసంగం, న్యాల్‌కల్, కోహీర్, మొగుడంపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, రామలింగారెడ్డి, మక్సుద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్ అలీ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉదయ్‌పాటిల్ పాల్గొన్నారు.

### మున్సిపల్ అనుమతి లేకుండా

## స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై నిషేధం : కమిషనర్

**జోగిపేట, జూలై 11, ప్రభాతవార్త:** మున్సిపల్ అనుమతి లేకుండా పట్టణంలో ఎక్కడాకూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయొద్దని అందోలు-జోగిపేట మున్సిపల్ కమీషనర్ తిరుపతి ఒక ప్రకటనలలో తెలిపారు. ఎవరైనా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా స్పీడ్ బ్రేకర్లను డొనేట్ చేస్తే అవసరమైన చోట మున్సిపల్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. అంతేగానీ పట్టణంలో ఎక్కడపడితే అక్కడ రోడ్ల మీద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాట్లు చేస్తే వాహనదారులకి ఇబ్బందులు ఏర్పడటంతోపాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకని మున్సిపల్ అనుమతిలేకుండా స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుపై నిషేధం విధించినట్లు కమీషనర్ తెలిపారు.

## వర్షాభావంతో ఎండుతున్న నారు

**హత్నూర జూలై 11,ప్రభాతవార్త:** వర్షాభావ పరిస్థితులో రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికి వానజాడలేకపోవడంతో వేసిన తుకం ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వర్షకాలం ప్రారంభంలో వేసిన తుకం, ఇప్పటికి నాటువేయాల్సి ఉండగా,వర్షాభావంతో వేసిన తుకం ఎండిపోతుండటంచూసిన రైతులు తుకంను కాపాడుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. హత్నూర మండలంలోని ఎక్కువశాతం రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి సాగుచేస్తూన్నారు.మండలం తౌహెర్‌ఖాన్‌పేటలోని రైతు తమపోలంలోని తుకంను కాపాడుకోవడానికి మినరల్ వాటర్, బబుల్స్ తో నీరుపోసి నారును దిక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మండలంలోని చాల మంది రైతులు ఎదోరకంగా,నారు దక్కించుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు.


నారుకు నీరు పోస్తున్న రైతులు

## నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఆశావహులకు నిరాశే

- రెండో విడతలోనైనా ఆశావహుల ఆశ నెరవేరేనా
- నామినేటెడ్ పదవులు దక్కేనా..
- మొదటి విడతలో జిల్లాకు నామినేటెడ్ పోస్టులు... కేటాయించపోవడంపై కాంగ్రెస్ శ్రేణుల అసంతృప్తి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ఎఐసిసి అదేశాల మేరకు మొదటివిడతలో భాగంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడంతో సిద్దిపేట జిల్లా నుంచి నామినేటెడ్ పోస్టును ఆశించిన ఆశావాహులకు నిరాశే మిగిలింది. రెండో విడతలోనైనా తమకు నామినేటెడ్ పోస్టు దక్కకపోతుందా అని ఆశావాహులు గంపెడశలో ఉన్నారు. సిద్దిపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడురి శ్రీనివాస్(ఎస్టీడి) మరో సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం కార్పొరేషన్ పదవులను ఆశిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ త్యాగం చేయడంతో పాటు పార్టీ అభ్యర్థులకు నామినేటెడ్ పోస్టుల్లో అధిక ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పిన విషయం తెలిసిందే!. గత అసెంబ్లీ ఎన్నికల్లో గూడూరి శ్రీనివాస్, దరిపల్లి చంద్రంలు పార్టీ టికెట్‌ను అశించినప్పటికి టికెట్ దక్కలేదు. శ్రీనివాస్ టిపిసిసి చేనేత విభాగం చైర్మన్‌గా గత 5 ఏళ్లనుంచి పని చేస్తున్నారు. అలాగే దరిపల్లి చంద్రంకు 2018, 2023లో టికెట్ వచ్చి నట్లే వచ్చి చేజారిపోయింది. అయినప్పటికీ నిరాశ చెందకుండా పార్టీ కోసం పనిచేస్తువస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు నాయకులు తమ బయోడెటాలను సిఎం రేవంత్ రెడ్డికి అందించినట్లు సమాచారం. మొదట విడతలోనే కార్పొరేషన్ పదవి దక్కుతుందని టిపిసిసి చేనేత విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రంలు ఆశించిన ఫలితం దక్కలేదు. టిపిసిసి సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు దరిపల్లి చంద్రం కార్పొరేషన్ పదవి దక్కకుంటే సిద్దిపేట



సుడా చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి గత కొద్ది నెలల రోజుల నుంచి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.అలాగే నామినేటెడ్ పోస్టులను దక్కించుకోవడానికి నియోజకవర్గ అశావాహులు సచివాలయం చుట్టూ నిత్యం చక్కర్లు కొడుతున్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా నుంచి సిఎం, మంత్రి ప్రాతినిథ్యం వహిస్తుండగానే 7 కార్పొరేషన్ పదవులను కేటాయించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో జిల్లాకు నేటీ వరకు ఒక్క నామినేటెడ్ పదవులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడ ంతో అశావాహులతోపాటు పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో ఉన్నారు. గత 10 ఏళ్లనుంచి పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ జెండాను మోస్తు, పార్టీ రాష్ట్ర అధిష్టానం ఇచ్చిన కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులు తమకు నామినేటెడ్ పోస్టులు దక్కుతాయని అశిస్తున్న వారి ఆశలు ఫలించడం లేదు. ఇప్పటికే సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీ ఎంతో బలహీనంగా ఉన్నప్పటికి పార్టీ రాష్ట్ర అధి ష్టానం దృష్టిసారించడం లేదని కార్యకర్తలు, నాయ కులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టులను అశిస్తున్న సిద్దిపేట సీనియర్ నాయకుల అశలు ఫలించేనో లేదో వేచిచూద్దాం.కాగా సిద్దిపేటకు చెందిన పార్టీ అశావాహులకు నామినేటెడ్ పోస్టులను కేటాయించి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ శ్రేణులు కోరుతున్నారు. నామినేటెడ్ పోస్టులను సిద్దిపేట అశావాహులకు కేటాయిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి లాభాం జరుగుతుందని

## వ్యవసాయాధికారులు నిబద్ధతతో పనిచేయాలి

- అధిక రాబడి పొందే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, జూలై 11 ప్రభాతవార్త:** రైతులు అధిక రాబడి పొందే పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం కొల్చారంలోని రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు ఆయిల్ ఫామ్ సాగు విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ వ్యవసాయ,ఉద్యానవన శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తూ రైతుల జీవన ప్రమాణాలు మెగురుపరచాలన్నదే లక్ష్యంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కువ గిరాకీ ఉన్న సేవలను రైతులకు అందించి ప్రకృతికి నష్టం వాటిల్లకుండా వ్యవసాయాన్ని జీవనోపాధి నుంచి వ్యాపారాత్మకంగా చేసుకునేందుకు చేయూతనిచ్చి తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ ఆదాయం పెంపొందించే మార్గాలపై దృష్టి సారిస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే వ్యవసాయ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ రైతులను ఆదాయం పెంచుతూ దేశ అభివృద్ధిలో వ్యవసాయం పాత్ర పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి రైతు వేదికలో నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ తన క్లస్టర్ పరిధిలో గల గ్రామాల్లో పర్యటిస్తూ పర్యటన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలిపే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా ప్రతి రైతు వేదిక క్లస్టర్ పరిధిలో 220 మంది రైతులతో సేంద్రీయ సాగు విధానం చేపట్టాలని, బ్యాంకులో రుణాలు పొంద లేని రైతుల వివరాలను సేకరించి వారికి సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు మంజూరు అయ్యేవిధంగా రైతులకు తోడ్పాటు అందించాలన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ఉత్తమ పద్ధతులు పాటిస్తున్నటువంటి రైతులను ఎంపిక చేసి మిగతా రైతులకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా వాళ్లు చేసిన పద్ధతులను మిగతా రైతులు పాటించే విధంగా కృషి చేయాలన్నారు. రైతు భరోసా, రైతు భీమా, పీఎం కిసాన్, పంటల నమోదు, వరి కొనుగోళ్లు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపు వంటి కార్యక్రమాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు చురుకుగా పాల్గొంటూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ దుకాణాలను విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తూ ఎట్లాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని, రైతులకు సరిపడా ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవాకేంద్రాలు,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రైవేట్ దుకాణాల ద్వారా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని, మండల వ్యవసాయ అధికారులు, సహాయ సంచాలకులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, ఆయిల్ ఫామ్ సాగుపై రాష్ట్ర ప్రత్యేక అడ్వైజర్ శ్రీరంగనాయకులు, మార్క్‌ఫెడ్ జిల్లా అధికారిణి, కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, జూలై 11 ప్రభాతవార్త:**
గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ స్టేడియం నందు ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్‌రూమ్ రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేస్తూ సీసీ టీవీల పర్యవేక్షణ, సెక్యూరిటీ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలకుసంబంధించిన కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్ భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ కార్యాలయ పరిశీలన...

జిల్లా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. అధికారులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ నిర్వహణ సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని, వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట మార్కెట్ చైర్మన్ పదవికి పెరుగుతున్న పోటీ?

**జోగిపేట, జూలై 11, ప్రభాతవార్త:**
జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్ పదవి నియామకం ఒక కొలిక్కి వచ్చేసిందనుకున్న సందర్భంలో అనూహ్యంగా కొందరు తమకు కూడా కావాలంటూ ముందుకు రావటంతో ప్రస్తుతం ఎవరికి ఆ పదవి కట్టబెట్టాలనే విషయంలో కొంత అనిశ్చితి ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పదవిని ఆశిస్తున్నవారందరూ కూడా మంత్రి దామోదర్ రాజనర్సింహకు విశ్వాసపాత్రులు కావటంతో ఛైర్మెన్ నియామకం విషయం ఇబ్బందికరంగా మారింది. జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మెన్ పదవి ఓసి జనరల్‌కు కేటాయించటంతో పోటీ ఎక్కువగా ఉంది. ఈ పదవి అందోలు మండలంకే కేటాయిస్తారని ప్రచారం జరుగుతున్నప్పటికీ, పుల్కల్ మండలానికి చెందిన నాయకులుకూడా ఆశిస్తుండటంతో ప్రస్తుతం ఎవరికి ఈ పదవి కట్టబెడతార్నదే ప్రశ్నార్థకంగా మారింది. అందోలు మండలం నుంచి ప్రధానంగా నేరెడిగుంట మాజీ సర్పంచు ఎం.జగన్మోహన్‌రెడ్డి, డాకూరు గ్రామానికి చెందిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు అత్యంత విశ్వాసపాత్రుడు డాకూరుకు చెందిన దివంగత మాజీ మార్కెట్ ఛైర్మెన్ జి.ఆర్.క్రిష్ణారెడ్డి సోదరుడు జి.ఆర్.మధుసూదన్‌రెడ్డితోపాటు, ఇదే గ్రామానికి చెందిన అక్సాన్‌పల్లి ప్రాథమిక సహకార సంఘం ఛైర్మెన్ నరెందర్‌రెడ్డి ప్రధానంగా ఈ పదవిని

### ఓసి జనరల్ కావడంతో క్యూకడుతున్న ఆశావహులు


ఎం.జగన్మోహన్‌రెడ్డి


జి.ఆర్.మధుసూధన్‌రెడ్డి


జి.నరేందర్‌రెడ్డి


ధనుంజయ్‌రెడ్డి

ఆశిస్తున్నారు. వీరితోపాటు పుల్కల్ మండలం నుంచి ముదిమాణిక్యం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు దుర్గారెడ్డి, గొంగ్లూరుకు చెందిన రాంచంద్రారెడ్డిలుకూడా రేసులో ఉన్నారు. ఇటీవలిదాకా అందోలు మండలానికి చెందిన నేరెడిగుంట మాజీ సర్పంచు ఎం.జగన్మోహన్‌రెడ్డి లేదా డాకూరుకు చెందిన జి.ఆర్.మధుసూధన్‌రెడ్డిల లో ఎవరో ఒకరికి మార్కెట్ ఛైర్మెన్ పదవి దక్కుతుందన్న ప్రచారం జరిగినప్పటికీ, పోటీ పెరుగుతుండటంతో సమీకరణాలు మారుతున్నాయి. తాజాగా పది సంవత్సరాలుగా మంత్రి దామోదర్ వెన్నంటే ఉన్న అందోలు మండలం రోళ్లపాడు గ్రామానికి చెందిన ధనుంజయ్‌రెడ్డి ఈ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితుల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఛైర్మెన్ విషయంలో అందరూ కలిసికట్టుగా నిర్ణయం తీసుకుని, ఒకరిని ప్రతిపాదిస్తే బాగుంటుందని నాయకులకు సూచించినట్లు తెలుస్తుంది. ఆశావహులు ఎక్కువవుతున్న సందర్భంలో నాయకుల మధ్య సయోధ్య కుదిరి ఏకాభిప్రాయానికి రావడం కష్టమేనని నేతలు పేర్కొంటున్నారు. ఇదిలాగే కొనసాగితే ఈ పదవికి నియామకం మరింత ఆలస్యమయ్యే అవకాశాలున్నాయి. పదవిని ఆశిస్తున్నవారందరూ కూడా మంత్రి దామోదర్‌కు విశ్వాసపాత్రులు కావటంతో ఎవరిని ఎంపిక చేస్తారన్న ఉత్కంఠ పెరుగుతోంది. అయితే ఈ పదవిని ఆశిస్తున్నవారు మాత్రం మంత్రి దామాదర్ రాజనర్సింహాదే తుది నిర్ణయమని పేర్కొంటున్నారు.


పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు

## మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదు

**చిన్నశంకరంపేట, జూలై 11, ప్రభాతవార్త:** గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని గ్రామస్తులు హెచ్చరించారు. మండల పరిధి మడూర్‌లో మద్యం దుకాణం అనుమతిని వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు గురువారం పంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిన సత్యనారాయణ భూమి 1579/ఆ సర్వే నంబర్‌లో కంటేనర్ నిర్మాణం చేయడానికి అనుమతి కోసం పంచాయతీ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాడని పంచాయతీ కార్యదర్శి యోగేష్ తెలిపారు. గత నెల 29వ తేది నాడు నోటీస్ బోర్డులో సైతం దరఖాస్తు కాగితాన్ని ఉంచామని, 15 రోజుల్లో గ్రామస్తులకు ఎవరికైన అభ్యంతరం ఉంటే లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇవ్వాలని ఆయన సూచించారు. నిర్వాహకులు పంచాయతీ అనుమతి రాకముందే మద్యం దుకాణం పనులు పూర్తి చేశారు. మా గ్రామం మద్యపానాన్ని నిషేదించి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నప్పటికి అబ్కారిశాఖ అధికారులు, గ్రామస్తుల అభిప్రాయ సేకరణ కూడ లేకుండా ఎలా అనుమతిచ్చారో తెలుపాలని అన్నారు. ఉన్నత అధికారులకు డబ్బులకు పోసి మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తున్నారని వారు ఆరోపించారు. మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే యువకులు చెడు వ్యవసనాలకు బానిసై కుటుంబాలు రోడ్డున పడుతాయని వాపోయారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం దుకాణం ప్రారంభించేది లేదని తెల్చి చెప్పారు. బుధవారం జిల్లా పాలానాధికారికి కూడ వినతి పత్రం అందించామని, గ్రామంలో పర్యటించి చర్యలు తీసుకోక పోతే పెద్ద ఎత్తున మెదక్-చేగుంట, గవ్వలపల్లి చౌరస్తా, రామాయంపేట ప్రధాన రహదారిపై రస్తారోకో చేస్తామని మహిళలు హెచ్చరించారు. దేవాలయాలు, రైతు వేదిక భవనం పక్కనే మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే దేవాలయాలకు ఎలా వెళ్లాలని అధికారులను వారు ప్రశ్నిస్తున్నారు.

## టిజిఐఐసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మాలాజగ్గారెడ్డి


టిజిఐఐసి చైర్మన్ బాధ్యతలు స్వీకరిస్తున్న నిర్మలాజగ్గారెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, జూలై 11, ప్రభాతవార్త:** టిజిఐఐసి కార్పోరేషన్ చైర్మేన్‌గా నిర్మలాజగ్గారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. గురువారం హైదరబాద్ బషర్‌బాగ్‌లోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. అట్టహసంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రమంత్రులతో పాటు కాంగ్రేస్ పార్టీ నాయకులు, పార్టీశ్రేణులు అధికసంఖ్యలో కార్యక్రమానికి హజరయ్యారు. సంగారెడ్డినియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, శ్రేణులు ఉదయం సంగారెడ్డి నుండి హైదరబాద్‌కు తరలివెళ్లారు. ఎన్నికల ముందు టిజిఐఐసి కమిషన్ చైర్మన్‌గా నిర్మలాజగ్గారెడ్డి నియమక ప్రకటన వెలువడినప్పటికి, ఎన్నికల నియమావళీ అమలులోకి రావడంతో ప్రమాణ స్వీకారం వాయిదా పడగా,రెండు రోజుల క్రితం కార్పోరేషన్ చైర్మేన్ల జాబితాను రాష్ట్రప్రభుత్వ మరోమారు విడుదల చేయడంతో నూతనంగా ఎంపికైన కార్పోరేషన్ చైర్మేన్లు బాధ్యతలు స్వీకరిచారు.టిజిఐఐసి కార్పోరేషన్ చైర్మేన్‌గా నిర్మలాజగ్గారెడ్డి గురువారం బాద్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి రాష్ట్రమంత్రులు శ్రీధర్‌బాబు,ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రబాకర్‌లు,ఎమ్మెల్యే సంజీవరెడ్డి,జిల్లా నాయకులు, మండలపార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంస్ఐ ఉమారెడ్డిని జిల్లా హెడ్ క్వార్టర్‌కు అటాచ్

### టూ టౌన్ సీఐపై విచారణకు అదేశం

**సిద్దిపేట అర్బన్, జూలై 11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో రవీందర్ న్యాయవాదిపై దురుసుగా ప్రవర్తించాడని ఆరోపణలు వచ్చినందున టూ టౌన్ ఎఎస్ఐ ఉమారెడ్డిని జిల్లా అఫీస్ హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేయడం జరిగిందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ మల్లారెడ్డి తెలిపారు. అలాగే టూ టౌన్ సీఐ ఉపేందర్‌పై ఆరోపణలు రావడంతో గజ్వేల్ ఏసీపీ కె.పురుషోత్త ంరెడ్డిని విచారణ అధికారిగా నియమించినట్లు తెలిపారు. విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మల్లారెడ్డి తెలిపారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు

### ఏఎస్ఐ ఉమారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నర్సాపూర్ జూలై 11, ప్రభాతవార్త :** న్యాయవాది రవీందర్‌రెడ్డిపై చేయిచేసుకున్న ఏఎస్ఐ ఉమారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సాపూర్‌కోర్టులో గురువారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ ప్రసిడెంట్ శ్రీనవాస్‌గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రవిందర్ రెడ్డి అనే న్యాయవాది బెల్ ఆర్డర్ తీసుకొని ఏఎస్ఐ ఉమారెడ్డి దగ్గరకు షూరుటీ పెట్టడానికి వెళ్లగా న్యాయవాది రవీందర్‌రెడ్డిపై ఏఎస్ఐ ఉమారెడ్డి దురుసుగా ప్రవర్తించడమే కాకుండా న్యాయవాది పై చేయి చేసుకొని అక్రమంగా కేసు బనాయించాడని తెలిపారు.న్యాయవాది పై కేసు పెట్టిన ఏఎస్ఐ ఉమారెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలని అదేవిదంగా ఆయన పై చట్ట పరంగా చర్యలు తీసుకొని న్యాయవాది రవిందర్‌రెడ్డికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఈ ఆందోళన ను రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ బార్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, మధుశ్రీ, స్వరూపరాణి, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.


విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

## ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కౌన్సిల్ ఆమోదం

**అమీన్‌పూర్, జూలై 11 (ప్రభాతవార్త):** అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మున్సిపల్ సాధారణ నిధులు నుండి 14 కోట్ల 50 లక్షల రూపాయలు మౌలిక వసతుల నిర్వహణ పనులు చేపట్టడానికి వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఆమోదం తెలిపారు. రోడ్లు, శానిటేషన్, హితహారం మొదలగు ప్రతిపాదనలతో పనులను చేపట్టడానికి కౌన్సిలల్ సభ్యులు ఆమోదం తెలపడం జరిగింది. అనంతరం పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, వైకుంఠ ధామాలకు సంబంధించిన పనులను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాల్సిన బాధ్యత తనతో పాటు కౌన్సిల్ సభ్యులందరికీ ఉందని, ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించాలని కౌన్సిల్ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో డీఈఈ వెంకటరమణ, ఏఈఈ ప్రవీణ్, మున్సిపల్ ఆర్వో వెంకటరామయ్య, ఎలక్ట్రికల్ ఏఈ మణికంఠ, ఎలక్ట్రికల్ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి



నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

**హుస్నాబాద్ రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** సిద్దిపేట బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిపై దాడి చేసిన టూ టౌన్ ఏఎస్ఐతో పాటు సీఐలను వెంటనే సస్పెండ్ చేయాలని హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుయ విలసాగరం మురళిమోహన్ డిమాండ్ చేశారు. గురువారం హుస్నాబాద్ కోర్టు ముందు నల్లబ్యాడ్జీలతో న్యాయవాదిపై పోలీసులు జరిపిన దాడిని నిరసిస్తూ నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాది రవిందర్‌పై దాడికి పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసుల తీరును ఖండిస్తూ నేడు (గురు)రేపు (శుక్ర) వారాలు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుగులోతు జుమ్లానాయక్, కార్యవర్గ సభ్యులు కన్నోజు రమకృష్ణ, జెరిపోతుల రవిందర్, సీనియర్ నాయవాదులు కొత్తపల్లి దేవేందర్, యాల్ల శ్రీనివాస్‌రెడ్డి, చిత్తారి హనుమయ్య, దీకొండ ప్రవీణ్, సదన్, శ్రీదేవి, స్వాతి, పర్శరాములు, జెరిపోతుల కిరణ్, సంపత్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాలి : రజితవెంకన్న



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, జూలై 11, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం 12, 14, 20 వవార్డులలో ఆయా వార్డుల కౌన్సిలర్లు పండ్లు, పూలమొక్కలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ వచ్చే తరాలకు స్వచ్ఛమైన గాలి అంది ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకం ద్వార మాత్రమే కాలుష్యాన్ని నివారించవచ్చని గుర్తుచేశారు. రోజు రోజుకు పర్యావరణం కాలుష్యం అవడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో మొక్కలు నాటకుంటే సహజంగా దొరికే గాలిని కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలాంటి పరిస్థితులు రాకముందే ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కనైనా నాటి దానిని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, వాల సుప్రజ నవీన్‌రావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవ ఇన్స్‌పెక్టర్ జాలిగం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్‌తో పాటుతదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి రాధాకిషన్

**కొల్చారం, జూలై 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏటిగడ్డ మాందాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో, వెంకటాపూర్ గ్రామ పంచాయితీ సమీపంలో వన హహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో లక్ష్మీనర్సింలు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రాధాకిషన్ హాజరైన మండల విద్యాధికారి నీలకంఠం, ఏపీవో మహిపాల్‌రెడ్డిలతో కలిసి మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జనార్ధన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు సంధ్య, అంజుమునిసా బేగం, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మీ, దుర్గయ్య, ఉపాధి హామీ కూలీలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని రైతుల పాదయాత్ర

**నాగల్‌గిద్ద, జూలై 11, ప్రభాతవార్త:** వర్షాలు కురువాలని రైతులు భజనలు చేస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నారు. మండలంలోని దామరగిద్ద, వల్లూరు, ముక్తాపూర్ పూసలపాడ్ తదితర గ్రామాల్లో వర్షాలు కురువాలని గురువారం రైతులు భజనలు చేస్తూ ఆయా గ్రామాల మీదుగా పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పండరి నాథ్ పాటిల్, శరణప్ప పాటిల్, బస్వరాజ్, తుకారాం, భజన మండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



వర్షాలు కురవాలని భజనలు చేస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్న రైతులు

# అవినీతి మయం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి

### పోస్టుమార్టంకు రూ.6 వేలు.. కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్న వైద్యులు

**గజ్వేల్, జూలై 11 (ప్రభాతవార్త):** చనిపోయిన వ్యక్తికి పోస్టుమార్టం చేయాలంటే అక్కడ సైతం చేతులు తడపాల్సిందే. ఒక మనిషి చనిపోతే వారి కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు నెలకొంటాయి. ప్రమాదం భారిన పడో, లేక ఆత్మహత్య చేసుకొని, లేదా అకస్మాత్తుగా మరణాలు సంభవించినప్పుడు పోస్టుమార్టం కొరకు గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి రాక తప్పదు. మార్చురీ గదిలో మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించాల్సివస్తే పై స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు చేతులు తడపాల్సివస్తుంది. ఆపదలో వారు ఉంటే మృతదేహానికి బట్ట, కవరు కోసమని రూ.2,500, ఇతరత్రా ఖర్చుల కోసం రూ.6వేల వరకు తీసుకుంటున్నారు. ఇదిలాఉండగా గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో విచ్చలవిడిగా దోపిడీ జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ప్రెగ్నెన్సీ మహిళలు సుమారు రోజుకు 100 మందికి పైగా ఓపి విభాగంలో చూపించుకుంటారు. వారికి టెస్టులు, స్కానింగ్‌ల పేరుతో ప్రభుత్వాసుపత్రిలో అన్ని ఉన్నా బయట ల్యాబ్‌లతో కుమ్మక్కై పలానా ల్యాబ్‌లో చేయించుకోవాలని, లేదంటే రిపోర్టు సరిగ్గారాదని, తప్పనిసరిగా ప్రైవేట్ ల్యాబ్‌కు వెళ్ళాలని వైద్యులు సూచించడం గమనార్హంగా ఉంది. కమీషన్ల కోసమే ప్రెగ్నెన్సీ మహిళలకు ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపుతున్నారు.




గజ్వేల్‌లోని ప్రభుత్వాసుపత్రి

గతంలో ప్రభు త్వాసుపత్రిలో ఉన్నతాధికారులు ఎన్నిసార్లు తనిఖీలు నిర్వహించినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రతి ఒక్కవనికి డబ్బుతో వెలకడుతూ ప్రభుత్వాసు పత్రిలో విధులను నిర్లక్ష్యం చేస్తున్నారు. వైద్యులు అంటే దైవంతో సమానమని ప్రతి ఒక్కరు భావిస్తే దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వాసుపత్రి నిర్వహణపై దృష్టి సారించాలని, ఇలా డబ్బులు తీసుకునే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే దేశం అభివృద్ధి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు వృత్తి పరమైన, అత్యున్నతస్థాయిలో చేరేందుకు పరిధిగల యూనిట్‌ను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో గురువారం యూబిఐ రీజనల్ మేనేజర్ వికాస్, ఎల్‌డిఎం గిరిబాబు, ఎస్‌బిఐ, ఏపీజీవీబీ అర్ఎంలు అరుణ జ్యోతి, ఉదయ్‌కిరణలతో కలిసి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మను చౌదరి మాట్లాడారు. గ్రామీణ మహిళలు అర్థికంగా బలోపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదే మహిళశక్తి కార్యక్రమం అన్నారు. యూనిట్ ఎంపికలో అత్యంత పకడ్బంధీగా అలోచన విధానం చేయాలనే దృడసంకల్పంతో సిద్ధంగాఉంటే రణాలు మంజూరు చేయడానికి బ్యాంకు అధికారులతోపాటు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరించడానికి సిద్దంగా ఉందన్నారు. పాల డెయిరీ, ప్రౌల్టీ- కోళ్ల పెంపకం లాంటివి వ్యవసాయ రంగంలో విస్తృత పరిధిలోనివి జిల్లాకు వచ్చిన క్యాంటీన్లు ఎంపిక చేసుకొని మంచి క్వాలిటీతో మంచి మెయింటెనెన్స్ నడపగలిగితే దీనిని మంచిన వ్యాపారం లేదన్నారు. పుడ్ బిజినెస్‌లో రాణించాలంటే మహిళలు ఒక సమూహంగా చేరి కష్టపడాల్సి ఉంటుందన్నారు. సోలార్ పవర్‌కు మంచి లాభాలు ఉన్నాయన్నారు. బ్యాంకు అధికారులు అన్ని విధాల సహకరించడానికి రెడిగా ఉన్నారని..మీరు యూనిట్ ఎంపిక చేసుకోవడమే అలస్యమన్నారు. మహిళలు అర్థికంగా ఎదుగదల సాధిస్తే అ కుటుంబంతో పాటు రాష్ట్రం దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. యూనిట్ గ్రౌండింగ్ చేసుకోని కష్టపడితే మహిళలకు ఉన్నత స్థాయిలో చెరుకుని జిల్లాకు మంచి పేరు ప్రతిష్టవస్తుందన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

## బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**ఝరాసంగం, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలోని సంగం(కే) గ్రామంలోని పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయులు నర్సింలు, పి సుధాకర్‌రెడ్డి, కే భాస్కర్ రెడ్డి, టి భాస్కే లక్ష్మణ్, ధశరత్, మల్లప్ప, అంజిరెడ్డి, నారాయణసింగ్, పి శంకుతల, స్వర్ణ జ్యోతి జయమ్మలను ఘనంగా సన్మానించారు. పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు రంజోల్ పాఠశాలకు బదిలీపై వెళ్లారు.

**శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...**



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**చౌటకూరు, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ఇతర పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు టి వినాథరి, ఎస్ ప్రతిమగౌడ్, పి విజయలక్ష్మి, జి మహేశ్వరి, వవి నాగభూషణం, దీప, భద్రప్పలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ ప్రభాకర్, ఉపాధ్యాయులు పి మల్లేశం, అబ్దుల్ ఖదీర్, బి మాణిక్యం ఎస్ రాములు, వీరేశం, ఎం శ్రీదేవి, ఆర్ సునీతబాయి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదికి ఆత్మీయ సన్మానం

**సంగారెడ్డి టౌన్, జూలై 11, ప్రభాతవార్త:** సంగారెడ్డి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం అయిన న్యాయవాది, సంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు వైద్యనాథ్ పాటిల్‌ను గురువారం కోర్టు న్యాయవాదులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యనాథ్ చేసిన సేవలను, అనుభవాలను ఈ సందర్భంగా న్యాయవాదులు కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాదులు జి అంజయ్య, మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్ జి వెంకట రాములు, సి ప్రకాష్, భగవాన్ రావు పాటిల్, శ్రీనివాస్ నర్సాపూర్, యండి అక్బర్, టి శ్రీనివాస్, యంఇ ఖలేద్, యంఇ అదిల్, బి వెంకట్ రాములు, జి శ్రీకాంత్, కే సుభాష్ చందర్ ఎల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**పెద్దశంకరంపేట, జూలై 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బద్దారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులకు గురువారం విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా బద్దారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాష్, ఉపాధ్యాయులు ఆనంద్, శ్వేత, నవనీతలు బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్లడంతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బదిలీపై ఎక్కడికి వెళ్లినా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు గోపి, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఘనంగా బోనాల ఊరేగింపు

**కొండాపూర్, జూలై 11 ప్రభాతవార్త:** ఆషాఢమాసం సందర్భంగా కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో గురువారం దుర్గామాతకు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఊరేగింపులో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. మహిళలు బోనాలతో గ్రామంలో ఊరేగింపు తీశారు. డప్పుచప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపు కొనసాగింది. దుర్గామాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచి ఇంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాములు, భూపాల్‌గౌడ్, లక్ష్మీకాంత్, సంగమేశ్వర్‌గౌడ్, నిజంపురం అనిల్, ఆనందం, నరేష్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

**చిన్నశంకరంపేట, జూలై 11, ప్రభాతవార్త:** ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త నర్సింలు అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం చందాపూర్‌కు చెందిన కార్యకర్త వెంకటమ్మ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ భీమా చెక్కు రూ.2లక్షల చెక్కు వారికి అందించారు. జిల్లా వ్యాప్తంగా 300 మంది కార్యకర్తలకు బీమా చెక్కులను అందించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, నాయకులు లక్ష్మా రెడ్డి, లక్ష్మణ్, రమాదేవి, శ్రీనివాస్, స్వామి, రమేష్, ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

# విధినిర్వహణలో కెజిబివిలో అడుగడుగునా నిర్లక్ష్యమే...!

**టేక్మాల్, జూలై 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 2012లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి దామెదర్ రాజనర్సింహ రూ, 38,75 లక్షల రూపాయల (ఆర్‌వియం నిధులతో) వ్యయంతో కస్తూర్బాగాంధీ పాఠశాల మౌలిక వసతుల నిర్మాణం చేపట్టారు. అప్పటి నుండి ఇప్పటి వరకు పాఠశాలకు మౌలిక సదుపాయిలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. ఆ పాఠశాలలో ప్రస్తుతం 200 మంది పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆ పాఠశాల్లో మరమ్మతులకు సైతం గత ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయలేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో అందోల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలన్న లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, అండ్ సైన్స్ టెక్నలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి సమస్యలు తేవడంతో ప్రత్యేక చొరవ చూపి రూ.70 లక్షలు మంజూరు చేశారు. మంత్రి దామోదర్ ప్రత్యేక దృష్టి పెట్టి నియోజవర్గాన్ని విద్యారంగంలో ముందుంచాలన్న లక్ష్యంతో సాగుతుంటే పాఠశాల నిర్వాహకులు విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తూ విధులను మమ అనిపిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా టేక్మాల్ కస్తూర్బా పాఠశాలలో పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన పాఠశాల యస్ఓనే విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అనేక ఆరోపణలు వచ్చినా పట్టించుకోని అధికారులు, జిల్లా ఉన్నతా స్థాయి అధికారులు తూ తూ మాత్రంగా పర్యవేక్షించి అంతా బాగుంది అనడం పలు అనుమనాలకు తావిస్తున్నాయి. ఇక్కడ పనిచేస్తున్న యస్ఓ సెలవు పెట్టి డిఎస్సీ కోసం చదువుతుందంటూ అందుకే సెలవు పెట్టిందని ఓ అధికారి చెప్పారు. తాను విధులకు రాకపోయినప్పటికీ సిబ్బందిని బెదిరిస్తు మీరు సక్రమంగా పనిచేయండి లేదా వెళ్లిపొండి అంటు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే ఓ ఉద్యోగి ఇబ్బందులకు తట్టుకోలేక వెళ్లి పోయినట్లు తెలిసింది.



టేక్మాల్ కస్తూర్బా పాఠశాల ఇన్‌సెట్లో(ఎస్ఓ ఖాళీ కుర్చి)

యస్ఓ విధులపట్ల నిర్లక్ష్యం వెనకలా విధులకు వెళ్లకున్న పర్వలేదు అంతా నేను చూసుకుంటా అంటు యస్ఓ నిర్లక్ష్యానికి మద్దతుగా అధికారుల ప్రమేయం ఉందన్న అనుమానాలున్నాయి. మండల నాయకులు అవసర నిమిత్తం ఫోన్ చేస్తే సైతం ఎత్తకపోవడం విద్యార్థుల అడ్మిషన్స్‌కు సైతం ఫోన్లు చేసిన ఎలాంటి సమాధానం ఇవ్వక పోవడం పై మండల నాయకులు మండిపడుతున్నారు. అందుబాటులో ఉండి పాఠశాలలో విద్యాభ్యాసం, మౌలిక వసతులు పర్యవేక్షించాల్సిన యస్ఓ 29 రోజులుగా సెలవులో ఉన్ననే చెబుతూ విధులకు రాక పోవడం ఎంటని ఎవరికివారే ప్రశ్నించుకుంటున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి విద్యాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కొరుతున్నారు.



వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

### మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై
## కేసులు నమోదు చేస్తాం : ఎస్ఐ తోట మహేష్

**హుస్నాబాద్, జూలై 11, ప్రభాతవార్త :** మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లి తండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తోట మహేష్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్సు, వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న వ్యక్తులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా వచ్చిన చట్టాలు కఠినతరంగా ఉన్నాయని డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇచ్చిన యజమానితో పాటు..నడిపినా వ్యక్తికి రూ 25వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డవారికి జైలుశిక్షతోపాటు భారీగా జరిమానా తప్పదన్నారు. అంతే కాకుండా వాహణం నడుపుతూ ప్రమాదాలకు కారణమైతే జైలుశిక్ష జరిమానా, ఒకే వ్యక్తిపై మూడు కేసులకంటే ఎక్కువ కేసులు నమోదైతే రౌడీషీట్, సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా వాహనాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గంజాయి, గుండుంబా లాంటివి సరఫరా చేసినా తీవ్ర పరిణామాలుంటాయన్నారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబందనలు పాటిస్తూ ప్రమాదాలు నివారించాలని, చలానాలు తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్లు తొలగించడం, ట్యాంపరింగ్ చేయడం లాంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

## పిల్లల ఎత్తు, బరువును తల్లిదండ్రులు పరిశీలించాలి
### కౌన్సిలర్ కాటం శోభరఘురామ్

**సిద్దిపేట అర్బన్, జూలై 10, ప్రభాతవార్త :** పిల్లల వయస్సు తగిన బరువు, ఎత్తును తల్లిదండ్రులు ప్రతి నెల చూసుకోవాలని కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 42వ వార్డులోని 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం గ్రోత్ మేళలో భాగంగా 0 నుంచి 5 యేండ్ల పిల్లల వయస్సుతోపాటు ఎత్తు, బరువు చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల 1 నుంచి 5వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల ఎత్తు, బరువు పరిశీలించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, కళ్యాణి, ఎఎన్ఎం లక్ష్మీ, అశ వర్కర్ అనురాధ, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**నర్సాపూర్ జూలై 11, ప్రభాతవార్త :** శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టి ముక్క శివారులోవెలిసిన చాకరి మెట్ల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం కాంగ్రెస్‌పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ దంపతులు శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరిని చల్లంగా చూడాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. అదేవిదంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు బాగా కురిసి పంటలన్ని సమృద్దిగా పండాలని దీంతో రైతులు సుఖ సంతోషాలతో విలిసిల్లాలని ఆయన దేవుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్, నాయకుల తదితరుల్లు పాల్గొన్నారు.

## ఫ్లిప్‌కార్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

**గుమ్మడిదల, జూలై 11 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ఫ్లిప్‌కార్ట్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ కీర్తన, అక్షిల్యా వైద్య బృందంచే మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ వారు మారుమూల పల్లెలను ఎంపిక చేసుకొని పేద, బడుగు, బలహీన వర్గాల వారికి, సామాన్యులకు వైద్య సేవలు అందించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో బీపీ, షుగర్, థైరాయిడ్, దంత పరీక్షలు, కాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, గర్భకోశ వ్యాధులు, సీజనల్ వ్యాధులకు పరీక్షలు జరిపి వాటికి సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామప్రముఖులు సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆలేటి సంజీవరెడ్డి, సద్ది విజయభాస్కర్‌రెడ్డి, పొన్నబోయిన లక్ష్మీనారాయణ, శ్రీచూర్ణం చక్రపాణి, సురభి వినోద్‌గౌడ్, సురభి నాగేష్‌గౌడ్, రాంప్రసాద్‌గౌడ్, మల్లన్నగారి శ్రీనివాస్, సరెడ్డిగారి భిక్షపతిరెడ్డి, ముద్దంగుల గోపాల్, సుంకరి శంకర్ పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్, జూలై 11, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పరిశీలించారు. ఆలయాన్ని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ప్రాంభించడం జరిగింది. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం పనులతోపాటు ధర్మశాలలో కొలువైన శ్రీవీరబద్ర స్వామి ఆలయాన్ని ఆయన పరిశీలించడం జరిగింది. ఆలయాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్ సరితా ఆంజనేయులుగౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీధర్‌గుప్త, నర్సాపూర్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేషం, నోముల సుధాకర్, కాశీనాథ్, నూక శ్రీనివాస్, వెంకటేశ్, హిందువాహిని నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సదానంద్, వార్డు ఆఫీసర్ శోభరాణి, ఉదయ్, ఆంజనేయులు, పరుశురామ్, సల్ల మురళీ, ఎల్లం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అబార్షన్ కేసులో నిందితుల అరెస్ట్

**హుస్నాబాద్, జూలై 11, ప్రభాతవార్త :** ఇటీవల హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన గర్బం తొలగించిన కేసులో నిందితులతో పాటు వారికి సహకరించిన వ్యక్తులను బుధవారం రాత్రి రిమాండ్‌కు పంపించినట్లు హుస్నాబాద్ సీఐ కోండ్ర శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాత్రి హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేసు వివరాలను ఎస్ఐ తోట మహేష్‌తో కలసి వెల్లడించారు. గత ఫిబ్రవరి నెలలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన సమేరా భేగం అనే ముస్లీం మహిళ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని వివాహం చేసుకుని వెళ్లి పోయి గర్బందాల్చిన తర్వాత తన తల్లిగారింటికి తిరిగి రావడంతో తనకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తిని చేసుకుని తప్పుచేశావని మందలిస్తూ వైద్య పరీక్షల నిమిత్తం హుజురాబాద్‌లోని మాధవి నర్సింగ్‌హోం అనే ప్రయివేట్ ఆసుపత్రిలో తమకు తెలిసిన ఓ ఆర్ఎంపి డాక్టర్ సహాయంతో వెళ్లి పరీక్షలు చేయించి తనకు తెలియకుండానే గన గర్బాన్ని తొలగించారని బాదితురాలు ఫిర్యాదులో వెల్లండించిందన్నారు. అయితే ఈ విషయంపై దర్యప్తు చేసిన తమ సిబ్బంది అబార్షన్ నిర్వహించిన ఆసుపత్రి యాజమాన్యాన్ని రిమాండ్‌కు తరలించడం జరిగిందని, ఈ విషయంలో బుధవారం రాత్రి అబార్షన్ నిర్వహించిన నిందులతో పాటు ఇందుకు సహకరించిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు స్పష్టం చేశారు. గర్బస్త్ర లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, అబార్షన్‌లు నిర్వహించడం చట్టరీత్య నేరం అని ఇలాంటి కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా, పాల్పడినట్లు తెలిసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్



జనాభా పెరిగితే ఏర్పడే సమస్యలను వివరిస్తున్న విద్యార్థి

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**జోగిపేట, జూలై 11, ప్రభాతవార్త:** జోగిపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే పరిణామాలపై ఈ పోటీలు సీనియర్ ఉపాధ్యాయులు ఏ.మాణయ్య పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్, ఉపాధ్యాయులు నరోత్తం, త్రినాథరావు, కె.రాములు, హన్మంత్ రాజ్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, మంజ్యానాయక్, చంద్రశేఖర్, విజయ నిరీక్షణ, సరిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి పట్టణంలో...**



సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ బాధ్యులు

**సంగారెడ్డి టౌన్, జూలై 11, ప్రభాతవార్త:** ప్రపంచ జనాభా నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గురువారం సంగారెడ్డిలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై జండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా అసుపత్రి వరకు వైద్య సిబ్బంది నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ జనాభా గణనీయంగా పెరెగుతోందని, ఇలా జనాభా పెరిగితే మౌలిక వసతులు కొరవడి ప్రజా జీవనం స్థంభించి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య,వైద్యం ఉపాధి ఆహారం జీవనం తదితర అవసరాలకు పోటీ పెరిగి సమాజంలో అసమానతలు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న కుటుంబ చింత లేని కుటుంబం అన్న నానుడిని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ శశాంక్ దేశ్‌పాండే, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ నాగనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు క్యాంపస్‌ను తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ



వసతి గృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఈశ్వర్ రాణి

**చౌటకూరు, జూలై 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని జేఎన్టీయూ క్యాంపస్‌ను గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాలమేరకు తహసీల్దార్ ఈశ్వర్‌రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపస్‌లోని పరిసరాలను, పరిశుభ్రతను క్షుణంగా పరిశీలించారు. విద్యార్థులకై వండి భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఈశ్వర్‌రాణి మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాలను, వంట గదులు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికి అప్పుడు చర్యలు తీసుకోవాలని బాధ్యులు ఆదేశించారు. కుళ్లిన కూరగాయలను వెంటనే బయటకు పంపేయాలన్నారు. క్యాంపస్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



ఉపాధ్యాయులను సన్మానించి వీడ్కోలు పలుకుతున్న హెచ్ఎం మీనా

**న్యాల్‌కల్, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విదులు నిర్వహించి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యా బద్దులు నేర్పించిన ఉపాధ్యాయులు సాయిలు, విశాల, బాల్‌రెడ్డి, యాదయ్య, శ్యామలలు బదిలీకావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల మీన ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు.

## కమిటీల పేరుతో రుణమాఫీపై కాలయాపన తగదు

**-సంగారెడ్డిలో రైతు సత్యాగ్రహంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు**

**సంగారెడ్డి టౌన్, జూలై 11, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మండిపడ్డారు. గురువారం సంగారెడ్డిపట్టణంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్షను నిర్వహించారు. కార్యక్రమానికి గోదావరి అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలను అమలుచేయకుండా రైతుల 2 లక్షల పంట రుణమాఫీకి కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. రైతుల రుణాలను వెంటనే మాఫీచేసి కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, శివకుమార్, చల్లా ప్రభాకర్ రెడ్డి, మందుల నాగరాజు, కసిని వాసు, రాజు గౌడ్, విజయ్‌కుమార్, పుల్లంగరి సురేందర్, మీనా గౌడ్, ద్వారకా రవి, పాపయ్య, సదానంద చారి, బుర్ర ప్రవీణ్ యాదవ్, శ్రీనివాస్, సుధాకర్, లింగమూర్తి, చరక లక్ష్మీ, పవన్, తేజస్విని, రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతు సత్యాగ్రహ దీక్షలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి

# రైతులతో దోబూచులాడుతున్న వరుణుడు

## కమ్ముకుంటున్న మేఘాలు-కానరాని వర్షాలు

**పుల్‌కల్, జూలై 11, ప్రభాతవార్త:** ఇదిగో వస్తున్నాను అన్నట్లుగా మేఘాలు కమ్ముకుంటున్నా వాన జాడ మాత్రం కానరావడం లేదు. మేఘాలు కమ్ముకోవడంతో రైతులు ఆనందంతో సంబర పడుతున్నా వరుణడు మాత్రం వానజల్లులు కురిపించకపోవడంతో రైతులు నిరాశగా మేఘాల వైపు ఎదురుచూస్తూ ఉంటున్నారు. రైతులతో వరుణదేవుడు దోబూచులాడుతుండటంతో అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని చెప్పవచ్చు. ఉమ్మడి పుల్కల్ మండలంలో రైతులకు సాగునీరు అందక పండిస్తున్న పంటలు ఎండిపోతున్నాయి. సాగునీటి సౌకర్యం లేకపోవడం, వరుణుడు కరుణించక దోబూచులాడుతుంటంతో రైతులు పంటలకు సాగు నీరు అందించేందుకు ప్రత్యామ్నాయ వైపు పరుగులు తీయక తప్పని పిరిస్థితి దాపురించింది. మండల కేంద్రమైన చౌటకూరు గ్రామానికి చెందిన రైతు మన్నె లింగయ్య తాను సాగు చేసుకుంటున్న వరిపంట ఎండిపోకుండా ఉండేందుకు ట్యాంకర్ల ద్వార పంటలకు సాగు నీరు అందిస్తుండటం ఇందుకు ఉదహరించవచ్చు. ఉమ్మడి పుల్కల్ మండలంలో కరువు తాండవస్తున్నట్లుగానే కానవస్తోంది. ఉమ్మడి మండలంలో భూగర్జ జలాలు అడుగంటిపోవడం, సాధారణ వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయ రంగం కుదేలయ్యేలా ఉందని రైతులు మదనపడుతున్నారు. ఉమ్మడి పుల్కల్ మండలంలోని ప్రధాన జలాశయాలైన సింగూరు, చెరువులు గొలుసుకట్టు చెరువులు ఎండిపోయి సాగుకు, తాగునీటికి ప్రజలు కటకటలాడే దుస్థితి దాపురించిందని ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు. ఉమ్మడి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రభుత్వం తమకు ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.



వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్న రైతు

## జోగిపేట ఎస్ఐగా పాండు బాధ్యతల స్వీకరణ

**జోగిపేట, జూలై 11, ప్రభాతవార్త:** జోగిపేట నూతన ఎస్ఐగా పాండు బాధ్యతలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఐల బదిలీల్లో భాగంగా ఇటీవలి దాకా జోగిపేట ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ కోహిర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సంగారెడ్డి విఆర్‌లో ఉన్న పాండును జోగిపేట ఎస్ఐగా నియమించారు. ఈమేరకు గురువారంనాడు సాయంత్రం ఆయన జోగిపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

## జహీరాబాద్ డివిజన్ పరిధిలో ఎస్ఐల బదిలీ

**జహీరాబాద్, జూలై 11, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీసు ఠాణాల ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి ఉత్తర్వులు జారీ చేశారు. జహీరాబాద్ ఠాణాలో ఎస్సైగా విధులు నిర్వహించిన లక్ష్మారెడ్డిని పటాన్‌చెరు ఠాణాకు బదిలీ చేయగా తాండూర్ ఎస్ఐగా సేవలు అందించిన కాశీనాథ్ జహీరాబాద్ ఠాణాకు బదిలీపై వచ్చారు. కాశీనాథ్ గతంలో చిరాగ్‌పల్లి ఎస్ఐగా విధులు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. చిరాగ్‌పల్లి ఎస్ఐగా సేవలు అందించిన టి నరేష్ ఝరాసంగం పోలీసు ఠాణాకు, ఝరాసంగం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి చిరాగ్‌పల్లి ఠాణాకు బదిలీ చేస్తూ ఎస్ఐ ఉత్తర్వులు జారీ చేశారు. కోహీర్ పోలీసు ఠాణాలో ఎస్ఐగా విధులు నిర్వహించిన కృష్ణయ్య రాయికోడ్ పోలీసు ఠాణాకు, కోహీర్ ఎస్ఐగా జోగిపేటలో ఎస్ఐగా పని చేసిన అరుణ్‌కుమార్‌లను బదిలీ చేశారు.

## హరీష్‌రావును కలిసిన సంతోష్‌గుప్త

**గజ్వేల్ టౌన్, జూలై 11 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్‌సి. సంతోష్‌గుప్త గురువారం మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు సంతోష్‌కు శాలువాతో సన్మానించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాస్కర్, దాసు, ఫర్ యు అసోసియేషన్ సభ్యులు విష్ణు, ఆరిఫ్, ప్రవీణ్, సంతోష్, వెంకటేష్, సతీష్, బిక్షపతి, సంపత్, బాలేష్, సాయి, నరేందర్, దయానంద్, వినయ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**గజ్వేల్ టౌన్, జూలై 11 (ప్రభాతవార్త):** లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్‌ను జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, లయన్ పరమేశ్వరచారి, కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్‌లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ఎన్‌సి.సంతోష్ యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాగే లయన్ నేతి శ్రీనివాస్ జపాల్ వెళ్తున్న సందర్భంగా అతన్ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : శివారెడ్డి

**గజ్వేల్ టౌన్, జూలై 11 (ప్రభాతవార్త):** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివారెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో రైతు రుణమాఫీ ఆమోదం తెలుపడం హర్షణీయమన్నారు.గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి మేలు చేయలేదని, కేవలం మాటలకే పరిమితమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తూ ప్రజాధరణ పొందుతున్నారని అన్నారు. గజ్వేల్‌కు వచ్చిన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం రాకుండా చేస్తుందని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.

## కళాకారులు కష్టజీవుల పక్షాన నిలబడాలి

**-ప్రజా నాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి ఏసు**

**కొండాపూర్, జూలై 11 ప్రభాతవార్త:** కళాకారులు కష్టజీవుల పక్షాన నిలబడి పని చేయాలని ప్రజా నాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి వి. యేసు అన్నారు. గురువారం కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ప్రజా నాట్య మండలి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజా నాట్య మండలి జిల్లా సహాయ కార్యదర్శి వి. యేసు మాట్లాడుతూ కళ కళ కోసం కాదని, కళ ప్రజల కోసం అనే నినాదంతో ప్రజా నాట్య మండలి పని చేస్తుందని అన్నారు. నాటి స్వాతంత్ర పోరాట కాలం నుండి నేటి పాలకుల మోసాలను అనేక రూపాల్లో ఎండగట్టి ప్రజలను చైతన్య పరచడమే ప్రజా నాట్య మండలి లక్ష్యమని అన్నారు. డబ్బు చుట్టు తిరుగుతున్న ప్రస్తుత కాలంలో కళాకారుల జీవనతం చాలా దుర్భరంగా ఉందని, ప్రభుత్వాలు, ప్రజలు కళలను ఆదరించాలని, కళాకారులను గౌరవించాలని, కళాకారులకు జీవన భృతి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కళాకారులకు అందేవిధంగా చూడాలన్నారు. అనంతరం ప్రజా నాట్య మండలి కొండాపూర్ మండల నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా నాట్య మండి అధ్యక్షులుగా టి. సుధాకర్, ఉపాధ్యక్షులుగా గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శిగా వి. రాజు, సహాయ కార్యదర్శిగా నాగేందర్, కమిటీ సభ్యులుగా నాని, శివ, ప్రభాకర్, విక్రమ్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి దేవాలయంలో హుండీ లెక్కింపు

**వర్గల్, జూలై 11(ప్రభాతవార్త):** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయ హుండీని గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 72 రోజులుగా భక్తులు స్వామివారికి హుండీ ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించగా 14 లక్షల 74వేల 97 రూపాయల ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపును సిద్దిపేట శ్రీ శరభేశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి రవికుమార్ పర్యవేక్షణలో లెక్కించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సత్యసాయి సేవా సమితి సభ్యులు, హైద్రాబాద్ భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది సుధాకర్, పాండు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



హుండీని లెక్కిస్తున్న భక్తులు



సేవాలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

## భవానిమాత సేవాలాల్ మహారాజ్ మందిరం ప్రారంభోత్సవం

**కంగ్టి, జూలై 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దెగుల్‌వాడీ తండాలో భవాని మాత సేవాలాల్ మహారాజ్ మందిరం ప్రారంభోత్స వ యజ్ఞ పూజ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.గురువారం భవాని మాత సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట యజ్ఞపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పౌరదేవి ఆశ్రమం బావి పీఠాదిపతి ఆశీస్సులు పొంది వారి చేత సన్మానం పొందారు. ఈ సందర్భంగా పి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవాలని సూచించారు. దేవుని దృష్టిలో అందరూ సమానులేనని అన్నారు.కాగా తండావాసులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బసిరెడ్డి, రాహుల్‌రెడ్డి, పరశురామ్ రాథోడ్, మాజీ సర్పంచ్ లక్ష్మన్‌నాయక్, మారుతి, సంతోష్, డేవిడ్‌రాజు, బాబు, అల్లభక్షి, తండా వాసులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ

**అల్లాదుర్గం, జూలై 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చేవెళ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ఇతర పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ ఆధ్వర్యంలో బదిలీ అయిన ఉపాధ్యాయులను బాబు, ప్రేమలతలను శాలువా పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులు అందించిన సేవలను ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



మహంకాళి ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్, జూలై 11 (ప్రభాతవార్త):** పట్టణంలో ఆదివారం నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య గురువారం మహంకాళి దేవాలయం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పరిసరాలలో శుభ్రం చేయించాలని సానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఏఈ శ్రీధర్‌రెడ్డిలకు సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల గొంతు నొక్కుతున్న కాంగ్రెస్

**హుస్నాబాద్ టౌన్, జూలై 11,ప్రభాతవార్త**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతునొక్కుతుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి మండిపడ్డారు.గురువారం ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిఎస్సి గడువు పెంచి పరీక్షల నిర్వహనకు సమయం ఇవ్వాలని వారు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై ప్రభుత్వం వారిపై పోలీసులతో లాఠీ చార్జీలు చేయిస్తూ ప్రశ్నించే గొంతునొక్కుతోందని మండిపడ్డారు.ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు మాని నిరుద్యోగుల సమస్యలను వెంటనే పసరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మహిళా శక్తితో ఆర్థికాభివృద్ధి తధ్యం : డిపిఎం

**ఝరాసంగం, జూలై 11, ప్రభాతవార్త:** మహిళా శక్తితో ఆర్థిక అభివృద్ధి, పురోగతి తధ్యమని డిపిఎం జయశ్రీరాజ్ అన్నారు. గురువారం ఝరాసంగంలోని పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జయశ్రీ రాజ్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగం గా మండలానికి 9 యూనిట్లు మంజూరు చేశామన్నారు. మహిళా శక్తి క్యాం టీన్, డైరీ యూనిట్లు 70, పేరటి కోళ్ల పెంకపకం 50, మదర్‌యూనిట్ 1, కస్టమర్ హియరింగ్ కేంద్రం 1 స్టిచ్చింగ్ సెంటర్‌లు 2, మిల్క్ పార్లర్ 1 ఉన్నాయన్నారు. యూనిట్లను నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న ఎస్‌హెచ్‌జీలు కామన్ ఇంట్రెస్టింట్ గ్రూప్‌లను గుర్తించి వెంటనే గ్రేడింగ్ అయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. మండలానికి మంజూరైన యూనిట్ల వివరాలను ప్రజాప్రతినిధుల దృష్టికితీసుకుపోవాలన్నారు. సమావేశంలో ఏపీఎం బాలకృష్ణ సిసిలు మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, నర్సమ్మ, ఎంఎస్ అధ్యక్షురాలు తుల్జమ్మ, కోశాధికారి సంగీత పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## మొక్కలు నాటి సంరక్షించాలి :కార్పొరేటర్

**రామచంద్రాపురం, జూలై 11, ప్రభాతవార్త:** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో గురువారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ మొక్కలు నాటి చెట్లుగా పెరిగే వరకు సంరక్షించుకుంటే పక్రుతి ఆహ్లాదకరంగా మారుతుందని, ఫలితంగా ప్రతి ఒక్కరు ప్రయోజనాలు అందుకుంటారన్నారు.

**ఆషాడ మాస బోనాల ఏర్పాట్లపై చర్చ...**

డివిజన్ పరిధిలోని మయూరినగర్ కాలనీలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించే బోనాల పండగ ఏర్పాట్లపై కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాలనీ వాసులు, ఆలయ కమిటి బాధ్యులతో గురువారం ఆలయ ప్రాంగణంలో చర్చించారు. అంతకు ముందు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా కార్పొరేటర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బోనాల పండగకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఫోన్‌లో సూచించారు. డివిజన్‌లో అన్ని బోనాల ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమంలో హార్టికల్చర్ మేనేజర్ సమీరా, కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు గౌడ్, సుదర్శన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అప్పల భాస్కర్, రాములు యాదవ్, సిఎం మల్లేష్, రఘురాంరెడ్డి, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష

**పుల్కల్, జూలై 11, ప్రభాతవార్త:** మండలంలోని బస్తాపూర్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో మిగిలిపోయిన సీట్ల కొరకు ఈనెల 12వ తారీఖున ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి మాసంలో ధరఖాస్తు చేసుకుని పరీక్షలు రాయలేని విద్యార్థులు, ప్రస్తుతం 6వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులు అర్హత పరీక్ష రాసేందుకు అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసిక్తి గల విద్యార్థులు 12న ఉదయం 10 గంటల వరకు పాఠశాలకు చేరుకునని పరీక్షలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

**రామచంద్రాపురం, జూలై 11, ప్రభాతవార్త:** వెలిమల తెలంగాణ మోడల్ పాఠశాలలో గురువారం ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. భారత వికాస్ పరిషత్, రాణి రుద్రమ బ్రాంచ్ వారు నిర్వహించిన శిబిరంలో క్లవ్ డెంటల్ క్లినికల్ పార్టనర్ విజిల్ అండ్ స్మైల్ ఆసుపత్రికి చెందిన దంత వైద్యులు పాఠశాలలోని 10 తరగతి, కళాశాల విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ రామ్‌ప్రసాద్, సంస్థ ఉపాధ్యాయులు, విద్యార్థులు, భారత్ వికాస్ పరిషత్, విస్టల్ బాధ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు అమానుషం

**పాపన్నపేట, జూలై 11, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిస్టులపై దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల మాజీ అధ్యక్షులు శశిదర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం శశిధర్‌రెడ్డి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలన్న డిమాండ్‌తో ఉస్మానియా యూనివర్సిటీ వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమాన్ని కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడాన్ని శశిధర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడి చేసిన పోలీసులపై కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని భేషరుతుగా క్షమాపలు చెప్పి విడుదల చేయాలని శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కెపాసిటీకి మించి బస్సులో విద్యార్థుల తరలింపు

**-పట్టించుకోని విద్యా, రవాణా శాఖ అధికారులు**

**కంది, జూలై 11, ప్రభాతవార్త:** బస్సులో ప్రయాణానికి విద్యార్థులు నిత్యం నానా అవస్థలు పడుతున్నా విద్యా శాఖ కాని, రవాణా శాఖ కాని పట్టించుకుంటున్న పాపన పోలేదు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... కందిలోని కోత్వార్ హైస్కూల్‌కు మండలంలోని ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు విద్యను అందుకునేందుకు నిత్యం వెళుతూ ఉంటారు. ఆయా గ్రామాల నుంచి పాఠశాల ఏర్పాటు చేసిన బస్సులో విద్యార్థులు విద్యను ఆర్జించేందుకు పాఠశాలకు పోతారు. విద్యార్థుల నుంచి బస్సులో ప్రయాణానికి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం అందుకు సరిపడ బస్సులను నడపడంలో మాత్రం విఫలమవుతోంది. బస్సులో 42 మంది విద్యార్థులు ప్రయాణించే అవకాశం ఉన్నా పాఠశాల యాజమాన్యం మాత్రం కెపాసిటీకి మించి 10 నుంచి 20 మంది విద్యార్థులను తరలిస్తున్నారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు ఇరుకిరుకుగా కూర్చుని నిత్యం పాఠశాలకు ప్రాయాస పడుతూ ప్రయాణించాల్సిన దుస్థితి దాపురించిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా శాఖ, రవాణా శాఖ కెపాసిటికి మించి విద్యార్థులను తరలిస్తున్న పాఠశాల బస్సుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





కెపాసిటీకి మించి విద్యార్థులను తరలిస్తున్న కోత్వాల్ హైస్కూల్ బస్సు

## కందిలో అర్ధరాత్రి ఇంట్లో దొంగతనం

**15 తులాల వెండి, అర తులం బంగారం అపహరణ**

**కంది, జూలై 11, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలకొట్టి యదేశ్చగా దోచేశారు. రూరల్ ఎస్ వినయ్‌కుమార్ కథనం ప్రకారం... కందికి చెందిన జంగంగారి రాములు కుటుంబ సభ్యులతో కలిసి సంగారెడ్డి పట్టణంలోని ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు అంటికి తాళం వేసి వెళ్లాడు. ఆ రోజు రాత్రి ఆసుపత్రిలోనే ఉండిపోయారు. ఇదే అదనుగా భావించిన దొంగలు బుధవారం రాత్రి ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోని బీరువాలో దాచుకున్న 15 తులాల వెండి, అర్ధ తులం బంగారంను దొంగలు ఎత్తుకుపోయారన్నారు. గురువారం రాములు కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోగా ఇంట్లో దొంగతనం జరిగిందని గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వినయ్‌కుమార్ క్లూస్ టీంతో సంఘటన స్థలానికి చేరుకుని ఇంటిని పరిశీలించారు.

**ఇటీవలే కాలనీలో దొంగతనం...**

ఇటీవలే రాములు ఇంటి పక్కలో ఇదే తరహాలో దొంగతనం చోటు చేసుకుందని కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఒకే కలనీలో పక్క పక్క ఇండ్లలో చోరీ జరగడం కాలనీ వాసులకు భయాందోళనకు గురిచేస్తోంది. పోలీసులు దొంగలను గుర్తించి కఠినంగా శిక్షించాలని, దొంగతనం చేసేందుకు దొంగలు భయపడేలా శిక్షించాలని కాలనీ వాసులు వినతి చేస్తున్నారు.



చోరీ జరిగిన ఇల్లు